KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 267 | శుక్రవారం 29 ఆగస్టు 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-

## ప్రభుత్వ స్టీల్‌ను దోచిన ఘనులు

### - హౌసింగ్ శాఖలో భారీ స్కాం బయటకు


- పేదల ఇంటి కలను దోచిన అధికారి-ఇన్‌స్పెక్టర్లు
- టన్నుల కొద్దీ స్టీలు బ్లాక్ మార్కెట్‌కి తరలింపు
- విజిలెన్స్ తనిఖీల్లో అవినీతి రేకెత్తింది
- బాధ్యులపై విధుల నుంచి తొలగింపు, రికవరీ ఆదేశాలు



**ప్రొద్దుటూరు, ఆగస్టు 29 (క్రాంతిన్యూస్ ):** పేదలకు న్యాయమైన స్థలంలో న్యాయమైన నివాసం కల్పించాలన్న ప్రభుత్వ సంకల్పానికి కొందరు అధికారి, సిబ్బంది నీళ్లు చల్లారు. హౌసింగ్ శాఖలో భారీ అవినీతి సంచలనం సృష్టిస్తోంది. ప్రజలకోసం ఇచ్చిన టన్నుల కొద్దీ స్టీల్, సిమెంటు ప్రభుత్వ ఉద్యోగుల చేతుల్లో బ్లాక్ మార్కెట్ బాట పట్టింది. 2 లో

## తెలంగాణకు కొత్త రైలు మార్గం

### - సికింద్రాబాద్-వాడికి కేంద్రం గ్రీన్ సిగ్నల్



- రూ.5,012 కోట్లతో మూడు, నాలుగు లైన్ల నిర్మాణం
- దేశవ్యాప్తంగా నాలుగు రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- వీధి వ్యాపారులకు 'పీఎం స్వనిధి' పథకం 2030 వరకు పొడిగింపు
- కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణకు అహ్మదాబాద్ బిడ్‌కు మంత్రివర్గం ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 28 (క్రాంతిన్యూస్ ):** తెలంగాణ రైల్వే అభివృద్ధికి కేంద్రం మరో కీలక ప్రాజెక్టుకు మంజూరు వేసింది. సికింద్రాబాద్ (సనత్‌నగర్)- వాడి మధ్య 173 కిలోమీటర్ల పొడవున కొత్త 3, 4వ లైన్ల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2 లో

## మహారాష్ట్రలో భవనం కూలి 17మంది మృతి



2 లో

## విద్యార్థులే లేని బడుల్లో తెలంగాణకు రెండో స్థానం

### పశ్చిమ బెంగాల్ తర్వాత రాష్ట్ర స్థాయిలో అత్యధిక 'జీరో స్కూళ్లు' తెలంగాణలో

హైదరాబాద్, ఆగస్టు 28(క్రాంతిన్యూస్ )




2 లో

- 2,245 పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా లేరు
- దేశవ్యాప్తంగా 7,993 జీరో స్కూళ్లు - కేంద్ర విద్యాశాఖ నివేదిక
- తెలంగాణలో 1,016 మంది టీచర్లు 'జీరో స్కూళ్ల'కే కేటాయింపు
- ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య మాత్రం క్రమంగా తగ్గుతుంది

తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగంలో ఆందోళన కలిగించే గణాంకాలు వెలుగుచూశాయి. దేశవ్యాప్తంగా ఒక్క విద్యార్థి కూడా లేని పాఠశాలలు సంఖ్యలో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. కేంద్ర విద్యాశాఖ తాజాగా విడుదల చేసిన 2024-25 యూడైస్ నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి.

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం 3,812 జీరో స్కూళ్లతో మొదటి స్థానంలో ఉండగా, తెలంగాణలో 2,245 స్కూళ్లు ఈ జాబితాలో ఉన్నాయి. అంటే రాష్ట్రంలోని చాలాచోట్ల ఒక్క విద్యార్థి లేకుండానే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు నిలిచిపోతున్నాయి.

ఈ జీరో స్కూళ్లలో మొత్తం 1,016 మంది ఉపాధ్యాయులు పోస్టింగ్‌లో ఉన్నట్లు నివేదికలో పేర్కొంది. అయితే వీరిని సమీప పాఠశాలలకు డిప్యుటేషన్‌పై పంపుతున్నారు.

## రాహుల్ గాంధీపై పాట్నాలో కేసు నమోదు

ప్రధాని తల్లిపై వ్యాఖ్యలపై వివాదం



2 లో

## దగ్గు మందు పేరుతో మత్తు దందా

### - 102 బాటిళ్లు సీజ్



2 లో

హైదరాబాద్ సరూర్‌నగర్ కొత్తపేటలో నిషేధిత దగ్గు మందు విక్రయిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. మూసం లక్ష్మణ్ అనే వ్యక్తి అష్టలక్ష్మి ఆలయం సమీపంలో మత్తు కలిగించే దగ్గు మందు విక్రయిస్తున్నట్టు సమాచారం మేరకు

## పెరిగిన బంగారం ధరలు..



2 లో

## గణేశ్ నిమజ్జనాల సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

### నేటి నుంచి సెప్టెంబర్ 5 వరకు

- ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో రాత్రివేళ ట్రాఫిక్ నియంత్రణ
- ఎన్టీఆర్ మార్గ్, పీవీఎన్‌ఆర్ మార్గ్‌లలో మధ్యాహ్నం 3నుంచి ఆంక్షలు
- ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని పోలీసుల సూచన



2 లో

## తెలంగాణను ముంచెత్తిన వర్షాలు

### -విద్యాసంస్థలకు రెండు రోజులు సెలవులు

- మేదక్, కామారెడ్డి, సిద్దిపేట, సిరిసిల్లలో వర్ష బీభత్సం
- వాగులు, వంకలు ఉప్పొంగి రాకపోకలకు అంతరాయం
- కోమట్‌పల్లి గ్రామం పూర్తిగా వరదలతో ముట్టడి
- వర్షాలతో నష్టపోతున్న వరినాట్లు - పంటచేలు ధ్వంసం

**హైదరాబాద్, ఆగస్టు 28 (క్రాంతిన్యూస్ ):**

తెలంగాణ రాష్ట్రాన్ని వర్షాలు ముంచెత్తుతున్నాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ నుంచి అత్యంత భారీ వర్షాలతో రాష్ట్రంలోని పలు జిల్లాలు అతలాకుతలమయ్యాయి. ముఖ్యంగా మేదక్, కామారెడ్డి, సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో వర్ష బీభత్సం కొనసాగుతోంది. వానలు ఎడతెరిపి లేకుండా కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు ప్రధాన రహదారులపైకి వరద నీరు వచ్చి చేరడంతో, గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ముఖ్యంగా కామారెడ్డి - ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై పాములవాగు వంతెన వరద ఉధృతికి కొట్టుకుపోవడం వల్ల, కోమట్‌పల్లి గ్రామం పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుపోయింది. 2 లో

## నేటిమాట

కాలాన్ని సంవత్సరాల గడిచిపోవడం కాదు, మనం చేసిన పనులు, మనం అనుభవించిన భావాలు, మనం సాధించిన విజయాలు కొలుస్తాయి.



జవహర్‌లాల్ నెహ్రూ

## బండి సంజయ్, కేటీఆర్‌లను కలిపిన వరద..

- సిరిసిల్లలో అనుకోకుండా ఎదురైన బండి సంజయ్ - కేటీఆర్
- మాటల యుద్ధం మర్చిపోయి.. సరదాగా మాటలు
- వరద సహాయంపై చర్చ- రాజకీయ గ్లామర్‌కు బ్రేక్!



**సిరిసిల్ల, ఆగస్టు 28 (క్రాంతిన్యూస్ ):**

తెలంగాణ రాజకీయాల్లో పలువురు నేతలు పదేపదే ఒకరిపై మరొకరు విమర్శలు గుప్పించడం మామూలైపోయిన పరిస్థితుల్లో, బండి సంజయ్ - కేటీఆర్ ల అనుకోని భేటీ అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఎప్పుడూ మాటల తూటాలతో ఎదురుదాడులు చేసుకుంటూ ఉండే ఈ ఇద్దరు నాయకులు, ఈసారి వరద బాధితులను పరామర్శించే కార్యక్రమంలో ఒకే వేదికపై కనిపించారు. 2 లో

# ప్రభుత్వ స్టీల్‌ను దోచిన ఘనులు

## - హౌసింగ్ శాఖలో భారీ స్కాం బయటకు

మొదటి పేజీ తరువాయి

తాజాగా మైదుకూరు సబ్ డివిజన్ పరిధిలోని హౌసింగ్ గోడౌన్‌ల్లో జరిగిన అక్రమాలు బయటపడ్డాయి. విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో అధికారికంగా ఉన్న స్టాక్‌కి, ఆన్‌లైన్‌లో చూపిన స్టాక్‌కి తీవ్ర వ్యత్యాసాలు కనిపించాయి.

### ఎవరు, ఎంత దోచారు?

మైదుకూరు టౌన్ శాంతినగర్ గోడౌన్ నుంచి ఏఈ ప్రమోద్ కుమార్ – వర్క్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రయ్య కలసి 6.858 మెట్రిక్ టన్నుల స్టీల్‌ను అక్రమంగా తరలించారు. మార్కెట్ విలువ సుమారు రూ. 4.38 లక్షలు.

మైదుకూరు రూరల్ హౌసింగ్ గోడౌన్ నుంచి మండల ఇన్‌చార్జ్ కె. నాగజ్యోతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సుహాసిని కలిసి 5.833 మెట్రిక్ టన్నుల స్టీల్‌ను బ్లాక్ మార్కెట్‌కి తరలించారు. దీని విలువ రూ. 3.73 లక్షలు.

### విజిలెన్స్ నివేదికతో ప్రకంపనలు:

ఈ ఏడాది మార్చి 11న, విజిలెన్స్ డీఈఈ పి. చంద్రశేఖర్ రాజు శాంతినగర్, మైదుకూరు రూరల్ గోడౌన్‌లను తనిఖీ చేశారు. అసలు గోడౌన్ స్టాక్‌కి, రికార్డుల్లో ఉన్న స్టాక్‌కి పోలిక లేకపోవడంతో, మార్చి 17న నివేదికను విజయవాడలోని హౌసింగ్ సీఈ–విజిలెన్స్ చీఫ్‌కు సమర్పించారు. దీని ఆధారంగా, నలుగురు ఉద్యోగులపై విధుల నుంచి తొలగింపునకు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే నష్టం చెందిన ప్రజాధనాన్ని బాధ్యుల వద్దనుంచి రికవరీ చేయాలని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ ఎం. శివప్రసాద్ జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు పంపారు. ఇంటి కలతో ఎదురు చూస్తున్న పేద ప్రజల కోసం ప్రభుత్వం కేటాయించిన సిమెంటు, స్టీలును కొందరు ఉద్యోగులు లాభం కోసం దోచుకోవడంపై స్థానిక ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి అవినీతిపరులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## దగ్గు మందు పేరుతో

# మత్తు దందా

మొదటిపేజీ తరువాయి

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ బాలరాజు, ఎస్సై రవి సిబ్బందితో కలిసి దాడి చేసి అతని వద్ద నుంచి 102 బాటిళ్లు సీజ్ చేశారు. ఈ మందు బాటిల్స్ MRPరూ.190 కాగా, లక్ష్మణ్ వాటిని రూ.350 చొప్పున విక్రయిస్తున్నాడు. ఈ మందులు డాక్టర్ చీటితో మాత్రమే అమ్మాల్సినవి. మత్తుకు బానిసైన కొంతమంది తక్కువ ధరకు వీటిని కొనుగోలు చేసి వినియోగిస్తున్నట్టు గుర్తించారు. సంబంధిత మెడికల్ హాల్స్‌పై చర్యలు తీసుకోవాలని డ్రగ్స్ కంట్రోల్‌కు సమాచారం అందించారు.

# బండి సంజయ్, కేటీఆర్‌లను కలిపిన వరద..

మొదటిపేజీ తరువాయి



సిరిసిల్ల జిల్లా ఎగువ మానేరు జలాశయం వద్ద జరిగిన ఈ భేటీలో ఇద్దరూ స్నేహపూర్వకంగా కలిసి మాట్లాడుకోవడమే కాకుండా, ఒకరినొకరు హృదయపూర్వకంగా పలకరించారు. బండి సంజయ్ – "ఎందన్నా గ్లామర్ తగ్గింది.. సన్నబడ్డావు" అని చెప్పగా, కేటీఆర్ నవ్వుతూ –"జుట్టు కూడా రాలిపోతుంది" అంటూ చమత్కరించారు. ఈ సంభాషణ విన్నవారంతా కాసేపు నవ్వుల ఊపులో తేలిపోయారు. ఇప్పటి వరకు వ్యక్తిగత దూషణలు, తీవ్ర విమర్శలతో ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తూ వచ్చిన రాజకీయ నేతలు, ఈసారి ఒక్కసారిగా తమ మానవత్వాన్ని చూపించడంతో, ప్రజల్లో మళ్ళీ ఆశనిరాశల మేళవింపుతో చర్చలు మొదలయ్యాయి. ఈ భేటీ అనంతరం ఇద్దరు నేతలు వరద సహాయక చర్యలపై సీరియస్‌గా మాట్లాడుకున్నారు. ఒకరిపై మరొకరు ఎప్పుడూ విమర్శలు చేసే నేతలు ఇలాంటి అనుకోని భేటీలో పరస్పర గౌరవాన్ని చూపడం, రాజకీయ చింతనలకు కొత్త దిశగా దారి తీస్తుందా? అనే ప్రశ్నలు తలెత్తిస్తున్నాయి.

అయితే బండి సంజయ్, వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన పేరుతో సిరిసిల్ల జిల్లాలోకి అడుగుపెట్టడం వెనుక రాజకీయ లక్ష్యాలున్నాయనే మాటలు కూడా వినిపిస్తున్నాయి. నిజమ్మెనా? కాదా? అనేది కాలమే చెబుతుంది.

# రాహుల్ గాంధీపై పాట్నాలో కేసు నమోదు

**- ప్రధాని తల్లిపై వ్యాఖ్యలపై వివాదం**

**-అసభ్యకర వ్యాఖ్యలపై బీజేపీ నాయకుడి ఫిర్యాదు**

**-గాంధీ మైదాన్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు**

**-"ఇండియా బ్లాక్ ర్యాలీని అనుమతించం'- బీజేపీ**

పాట్నా, ఆగస్టు 28 (క్రాంతిన్యూస్ ):

ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై పాట్నాలో కేసు నమోదైంది. బీజేపీ నేత కృష్ణ సింగ్ కల్లు చేసిన ఫిర్యాదుతో గాంధీ మైదాన్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు అయిందని సమాచారం.

దర్భంగా జిల్లాలో జరిగిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ప్రధాని మోదీని మాత్రమే కాకుండా, ఆయన కుటుంబాన్ని కూడా నిందించేలా ఉన్నాయంటూ బీజేపీ తీవ్రంగా మండిపడుతోంది. "ప్రపంచంలో లేని వ్యక్తిపై అసభ్యంగా మాట్లాడటం బాధాకరం. మా తల్లిపై ఎవరు దుర్భాషలు వాడినా ఊరుకునేది లేదు" అని కల్లు స్పష్టం చేశారు.

### ఇండియా బ్లాక్ ర్యాలీకి అడ్డుకట్ట?

ఇటీవల బీహార్‌లో జరగనున్న ఇండియా బ్లాక్ ర్యాలీపై కూడా బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. "ఓట్ల దొంగతనం జరుగుతోందని ఆరోపణలతో ర్యాలీ జరపడం సరికాదు" అంటూ, రాష్ట్రంలో ఆ కార్యక్రమానికి అనుమతి ఇవ్వబోమని బీజేపీ నేతలు హెచ్చరించారు.

### బీజేపీ నుంచి తీవ్ర విమర్శలు:

రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి. నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా స్పందించారు. "రాహుల్ గాంధీ నోటిలోంచి వినిపిస్తున్న భాష ప్రజాస్వామ్యానికి మచ్చ" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. "ప్రధాని మోదీ 11 ఏళ్లుగా పేద తల్లి కొడుకుగా దేశాన్ని ముందుకు నడిపిస్తున్న తీరు కళ్ళజూసిన విషయమని, అలాంటి వ్యక్తిపై వ్యక్తిగత విమర్శలు చేయడం కాంగ్రెస్ నీతిని, స్థాయిని తెలియజేస్తోంది" అని ఎద్దేవా చేశారు.

"కాంగ్రెస్ పార్టీ అట్టడుగు స్థాయికి చేరింది. రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ ఇద్దరూ ప్రజల ముందు క్షమాపణలు చెప్పాలి" అని బీజేపీ డిమాండ్ చేసింది.

### కాంగ్రెస్ కౌంటర్:

మరోవైపు, బీజేపీ ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు అసంబద్ధ విషయాలను లేవనెత్తుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. "రాహుల్ గాంధీ మాట్లాడిన విషయం ప్రభుత్వ విధానాలపై విమర్శ మాత్రమే, దానిని వ్యక్తిగత దూషణగా మలచడం బీజేపీ కుట్ర" అని పేర్కొంది.

# విద్యార్థులే లేని బడుల్లో తెలంగాణకు రెండో స్థానం

మొదటిపేజీ తరువాయి

గత మూడేళ్లలో రాష్ట్రంలో జీరో స్కూళ్ల సంఖ్య గణనీయంగా పెరుగుతూ రావడం గమనార్హం:

2022–23లో: 1,672 స్కూళ్లు

2023–24లో: 2,097 స్కూళ్లు

2024–25లో: 2,245 స్కూళ్లు

విపరీతంగా పెరుగుతున్న ఈ గణాంకాలు విద్యావ్యవస్థపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

### ఏకోపాధ్యాయ పాఠశాలల తగ్గింపు ఊరట

ఇక ఒకే ఉపాధ్యాయుడితో నడిచే పాఠశాలల సంఖ్య మాత్రం కొంత తగ్గుముఖం పట్టింది.

2022–23లో: 6,054

2023–24లో: 5,895

2024–25లో: 5,001

ఈ పాఠశాలల్లో 62,288 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, సగటున ఒక్కో స్కూల్లో 12 మంది విద్యార్థులే ఉన్నారు.

జాతీయ సగటుతో పోల్చితే...

10 మందిలోపు విద్యార్థులున్న పాఠశాలలు తెలంగాణలో 12.7% కాగా, జాతీయ సగటు కేవలం 5.1% మాత్రమే. ఈ అంశంలో ఉత్తరాఖండ్, అరుణాచల్ ప్రదేశ్, లద్ధాఖ్ రాష్ట్రాలు మాత్రమే తెలంగాణ కంటే అధ్వాన స్థితిలో ఉన్నాయి.

### మూసివేయాల్సిన పాఠశాలలేనా?

**నూతన విద్యా విధానంపై ప్రశ్నలు...**

ఈ గణాంకాలు ఒకవైపు విద్యార్థుల గణనీయమైన పడిపోతున్న సంఖ్యను సూచిస్తుండగా, మరోవైపు విద్యా వనరుల వినియోగంపై, ప్రభుత్వ వ్యయప్రణాళికలపై ఊరతరమయిన ఆలోచన అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బాల్య విద్యపై ప్రత్యేక దృష్టి, ప్రాథమిక స్థాయిలో అభివృద్ధి చర్యలు లేకుంటే, విద్యారంగం మరింత వెనుకబడే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు.

# తెలంగాణను ముంచెత్తిన వర్షాలు

మొదటిపేజీ తరువాయి



గ్రామాన్ని మూడువైపులా చుట్టుముట్టిన వరద నీరు ఆ ప్రాంత ప్రజలను ఇళ్లకే పరిమితం చేసింది. గ్రామస్థులు తాము సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను వేడుకుంటున్నారు.

**విద్యాసంస్థలకు సెలవులు:**

ఈ విపరీత వర్ష పరిస్థితుల దృష్ట్యా కామారెడ్డి జిల్లాలో అన్ని విద్యాసంస్థలకు మరో రెండు రోజుల పాటు సెలవులు ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మిగతా జిల్లాల పరిస్థితులు సమీక్షించి తదుపరి నిర్ణయం తీసుకునే అవకాశముంది.

**వాతావరణ హెచ్చరికలు:**

వాతావరణ శాఖ ప్రకారం, రానున్న 48 గంటల్లో కామారెడ్డి, మేడక్, సిరిసిల్ల, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 62 నుంచి 87 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీస్తాయని అధికారులు హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయటకు వెళ్లకూడదని సూచించారు.

**పంటలకు భారీ నష్టం:**

సజ్జనపల్లి– శట్పల్లి మధ్య రహదారి పాక్షికంగా ధ్వంసమైంది. లింగంపేట మండలంలోని జల్దిపల్లి, కన్నాపూర్ చెరువులు పెక్కు నీటిని విడుదల చేస్తుండటంతో, వందల ఎకరాల్లో సాగులో ఉన్న వరినాట్లు పూర్తిగా నీట మునిగి నష్టపోయాయి. గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో అత్యవసర సేవలూ అడ్డంకులు ఎదుర్కొంటున్నాయి.

**అధికారుల అప్రమత్తత:**

స్థానిక అధికారులు అత్యవసర మరమ్మతులు చేపడుతూ ప్రజలకు సహాయ చర్యలు అందిస్తున్నారు. అయితే వర్ష ప్రభావిత గ్రామాల్లో నష్టాన్ని అంచనా వేసే ప్రక్రియ కూడా ప్రారంభమైంది.

# మహారాష్ట్రలో భవనం కూలి 17మంది మృతి

మహారాష్ట్ర పాల్ఘర్ జిల్లా విరార్‌లోని నారంగిలో విషాద ఘటన చోటుచేసుకుంది. రమాబాయి అపార్ట్‌మెంట్ పేరుతో 2011లో అనుమతులు లేకుండా నిర్మించిన నాలుగు అంతస్తుల భవనంలోని ఓ భాగం కుప్పకూలి 17మంది మృతిచెందారు. వీరిలో తొలి పుట్టినరోజు జరుపుకుంటున్న పాప ఉత్కర్ష(1), తల్లిదండ్రులు ఓంకార్, ఆరోహీ సహా బంధువులు ఉన్నారు. మరో 9మంది గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనపై బిల్డర్ నిట్టల్ సానేపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

# జీహెచ్‌ఎంసీ ఖజానాకు కన్నం..

## రూ.56 లక్షలు కాజేసిన ఆపరేటర్




హైదరాబాద్: జీహెచ్‌ఎంసీలో మరో అవినీతి బాగోతం బయటపడింది. ఆన్‌లైన్ చెల్లింపుల విధానం అందుబాటులోకి వచ్చినా నగదు వసూళ్లను కొందరు అక్రమార్జన వనరుగా మార్చుకున్నారు. సంస్థలోని పౌర సేవా కేంద్రాల్లో (సీఎస్?సీ) వసూలైన పన్నును ఖజానాలో జమ చేయకుండా కొందరు ఉద్యోగులు నొక్కేశారు. శేరిలింగంపల్లి జోన్‌లో ఈ బాగోతం మరోసారి బయటపడింది. చందానగర్ సర్కిల్ ఏర్పడిన నాటి నుంచి అక్కడి పౌర సేవా కేంద్రంలో ఓ మహిళ(సుభాషిణి) కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తోంది. ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుము వంటి చెల్లింపులతో పాటు జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, ఆస్తిపన్ను మదింపు దరఖాస్తుల స్వీకరణ సీఎసీలో జరుగుతోంది. పౌరులు చెల్లించిన ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుమును బల్దియా ఖాతాలో ఆమె జమ చేయలేదని తాజాగా నిర్వహించిన ఆడిట్‌లో బహిర్గతమైంది. 2024–25 ఆర్థిక సంవత్సరం ఆరంభం నుంచి ఇప్పటి వరకు సుమారు రూ.56 లక్షలు పక్కదారి పట్టాయని అధికారులు అంతర్గత పరిశీలనలో గుర్తించారు.

# తెలంగాణకు కొత్త రైలు మార్గం

మొదటిపేజీ తరువాయి



ఈ ప్రాజెక్టు కోసం రూ.5,012 కోట్లు ఖర్చు చేయనున్నారు. నాలుగు రాష్ట్రాల పరిధిలో వస్తున్న ఈ మార్గం నిర్మాణాన్ని ఐదేళ్లలో పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ ప్రాజెక్టుతో రైల్వే మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు, రవాణా వేగం పెరిగి ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. ఇదే కాకుండా, కేంద్ర మంత్రివర్గం మొత్తం రూ.12,328 కోట్ల విలువైన నాలుగు కొత్త రైల్వే ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చింది. వీటి వల్ల పలు రాష్ట్రాల్లో రవాణా రంగం అభివృద్ధి చెందనుంది.

### వీధి వ్యాపారులకు ఊరట - 'పీఎం స్వనిధి' మరికొద్ది సంవత్సరాలు

మరోవైపు, వీధి వ్యాపారులకు ఊరట కలిగించేలా 'ప్రధాన్ మంత్రి స్వనిధి పథకాన్ని' 2030 మార్చి 31 వరకు పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకాన్ని రూ.7,332 కోట్లతో పునర్నిర్మించారు. పథకంలోని రుణ పరిమితులను కూడా పెంచారు: మొదటి విడత రుణం: రూ.10,000 నుంచి రూ.15,000 కు రెండో విడత రుణం: రూ.20,000 నుంచి రూ.25,000 కు మూడో విడత రుణ పరిమితి రూ.50,000 యథాతథంగా కొనసాగుతుందిడిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు వీధి వ్యాపారులకు రూ.1,600 ప్రోత్సాహక నగదు కూడా ఇవ్వనున్నారు.

### కామన్వెల్త్ గేమ్స్ బిడ్‌కు గ్రీన్ సిగ్నల్

దేశం చివరిసారిగా 2010లో కామన్వెల్త్ క్రీడలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడా ఘట్టం మళ్లీ రిపీట్ కావచ్చు. 2030 కామన్వెల్త్ క్రీడలు అహ్మదాబాద్‌లో నిర్వహించేందుకు భారత్ బిడ్ వేయాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో దేశ క్రీడా రంగంలో మళ్లీ చురుకుదనం కనిపించనుంది.

# గణేశ్ నిమజ్జనాల సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, ఆగస్టు 29 (క్రాంతిన్యూస్ ):

గణేశ్ ఉత్సవాల నేపథ్యంలో నగరవ్యాప్తంగా విగ్రహాల నిమజ్జనాలు శ్రద్ధాభక్తులతో జరుగుతున్నాయి. నిమజ్జనాల రద్దీ నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 5 వరకు ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి రానున్నాయని జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు. నిమజ్జనాలకు వచ్చే విగ్రహాల సంఖ్యను బట్టి, ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, పీవీఎన్‌ఆర్ మార్గ్‌లలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని వివరించారు. నిమజ్జనాల సమయంలో ఈ మార్గాల్లో సాధారణ వాహనాలకు అనుమతి ఉండదని పేర్కొన్నారు. పౌరులు, డ్రైవర్లు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని, ప్రయాణానికి ముందే ట్రాఫిక్ అప్డేట్స్ తెలుసుకొని రావాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. నగరంలో నిమజ్జనాల సందర్భంగా భారీ రద్దీ ఉండే అవకాశముండటంతో, సమయానికి గమ్యానికి చేరాలంటే ముందస్తు ప్రణాళిక అవసరం అని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# పెరిగిన బంగారం ధరలు..

న్యూస్ డెస్క్,28 ఆగస్టు( క్రాంతిన్యూస్ ) :

పండుగ సీజన్ కావడంతో దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారానికి డిమాండ్ పెరిగింది. ఫలితంగా నేడు మరోసారి పసిడి ధరలకు రెక్కలొచ్చాయి. ఈ వారంలో బంగారం ధర పెరగడం ఇది మూడోసారి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నిన్నటితో పోలిస్తే నేడు 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర స్వల్పంగా పెరిగి రూ.1,02,610కు చేరుకుంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా కాస్త పెరిగి రూ.94,060కు చేరుకుంది. ఇక 18 క్యారెట్‌ల బంగారం ధర రూ.76,960కు ఎగబాకింది. ఇక కిలో వెండి ధర కాస్త తగ్గి రూ.1,19,900కు చేరుకుంది. 10 గ్రాముల ప్లాటినం ధర రూ.37,910గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం స్పాట్ గోల్డ్ రేట్ 3,400 డాలర్ల వద్ద స్థిరంగా కొనసాగుతోంది.

# “సామాజిక బాధ్యతగా ప్రజలకు అండగా నిలుస్తాం”

## SRR ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

- బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన SRR ఫౌండేషన్
- పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సహాయక చర్యలు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వేగంగా స్పందన
- గ్రామస్థుల నుంచి ప్రశంసలు, కృతజ్ఞతలు



రాయపర్తి,28ఆగస్టు (క్రాంతిన్యూస్ ): వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ప్రముఖ నాయకులు బాధ రవి అన్న కుమారుడు బాధ వాసు అనారోగ్యంతో హన్మకొండలోని లాస్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని గమనించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి SRR ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు, బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధ వాసుకు మానసికంగా తోడుగా ఉండడమే కాకుండా, ఆరోగ్య సేవల ఖర్చులకు ఉపశమనం కలిగించే విధంగా ఈ సహాయం అందించారు.

అలాగే, అదే మండలంలోని కొత్త రాయపర్తి గ్రామానికి చెందిన నిరుపేద దుబ్బరి సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, అతని కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని SRRఫౌండేషన్ అందించింది. ఈ సహాయాన్ని మండల మాజీ జడ్పీటీసీ సభ్యుడు రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు బైరు యాకన్న తదితరుల సమక్షంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, “సామాజిక బాధ్యతతోనే ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ను స్థాపించాం. ఆపదలో ఉన్నవారికి తోడుగా ఉండటం మా ప్రధాన లక్ష్యం,” అని పేర్కొన్నారు. గ్రామస్థులు ఫౌండేషన్ సేవలను



ప్రశంసిస్తూ, బాధిత కుటుంబాలను ఆదుకున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




నాగారం,28 ఆగస్టు(క్రాంతిన్యూస్): ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం చిర్యాల ఎక్స్ రోడ్ వద్ద గల జయ మోహన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన నంది సుధాకర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయుడిగా సుధాకర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని ఆయన అన్నారు. ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుంది అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు నేమూరీ మహేష్ గౌడ్, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండలంలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రదర్శన

### ఆక్షేపణలకు చివరి తేదీ ఈ నెల 30- ఎంపీడీఓ జి. కిషన్


రాయపర్తి,28 ఆగస్టు ( క్రాంతిన్యూస్) :రాయపర్తి మండలంలోని 40 గ్రామ పంచాయతీల్లో మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా మరియు పోలింగ్ స్టేషన్ల జాబితా ఈరోజు ప్రదర్శించబడుతున్నదని మండల అభివృద్ధి అధికారి జి. కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఓటర్ల జాబితాలో ఉన్న వివరాలను ప్రజలు పరిశీలించి, ఎవరైనా తమ పేరు లేకపోతే లేదా తప్పుగా ఉంటే, లిఈ నెల 30వ తేదీ లోపు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో లేదా ఎంపీడీవో కార్యాలయంలో ఆక్షేపణలు తెలియజేయవచ్చు,” అని సూచించారు. అందిన ఆక్షేపణలను అధికారులు పరిశీలించి, అవసరమైన దిద్దుబాట్లు చేసిన అనంతరం సెప్టెంబర్ 2న తుది జాబితా వెలువడనుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాశ్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కట్రియాల గ్రామంలో ముసాయిదా ఓటర్ జాబితా కార్యక్రమం

### -పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తుల అనుబంధంతో విజయవంతంగా నిర్వహణ

వర్ధన్నపేట,28 ఆగస్టు(క్రాంతిన్యూస్ ):వర్ధన్నపేట నియోజకవర్గంలోని కట్రియాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ముసాయిదా ఓటర్ జాబితా ప్రదర్శన కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆహ్వానం మేరకు, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు సూచనలతో, వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ నరుకుడు వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీ కార్యదర్శితో కలిసి ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రదర్శించి, గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ, “వార్డుల వారీగా ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాను ప్రతి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, బూత్ కమిటీలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించాలి. ఈ నెల 30వ తేదీలోపు ఏవైనా తప్పులుంటే సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలి,” అని తెలిపారు. ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు ఈ సూచనలు చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



వర్ధన్నపేట మండల అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుజ్జ రవీందర్ రెడ్డి, ఎండి అక్బర్, నాంపెల్లి రవీందర్, తీగల సునీత గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలికట్టే చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల షెడ్ల తొలగింపునకు గ్రామస్తుల విజ్ఞప్తి



విడపనకల్లు,ఆగస్టు28 (క్రాంతిన్యూస్):కరకముక్కల గ్రామంలో ఇళ్ల మధ్య ఏర్పాటు చేసిన రెండు గొర్రెల షెడ్ల వల్ల దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు కేగాదిలింగ, కాశీ, నాగరాజు తదితరులు తెలిపారు. సుమారు 1000 గొర్రెలు ఉండడంతో పెంట దిబ్బల వల్ల వాతావరణం దుర్గంధంగా మారిందని వాపో యారు. ఇటీవల వర్షాల కారణంగా సమస్య మరింత తీవ్రమైందన్నారు. దీనిపై స్థానిక సచివాలయంలో ఫిర్యాదు చేయగా, గ్రామ కార్యదర్శి లోకేష్ స్పందించి పరిశీలించారని, అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని చెప్పారు. గ్రామస్తులు అధికారులు తక్షణమే మరికిన షెడ్లను తొలగించాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో హైమాస్ట్ లైట్స్ మంజూరు



మోత్కూర్ 28ఆగస్టు(క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామానికి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ ప్రత్యేక నిధులతో దాదాపు 135000(లక్ష ముప్పై ఐదు వేల రూపాయల ) వ్యయంతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్స్ ను నేడు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారు.

## కాలనీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, సిపిఎం పార్టీ పోరుబాట.

### -జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి



మోత్కూర్ 28ఆగస్టు(క్రాంతి న్యూస్): గురువారం రోజున జిల్లా పార్టీ పిలుపు మేరకు మోత్కూర్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పోరుబాట నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ..... మున్సిపల్ కేంద్రంలోని 7వ వార్డు నుండి కౌన్సలర్ గా గెలచినా తీపి రెడ్డి సావిత్రి మెగా రెడ్డి దాదాపు నాలుగు సంవత్సరాలు చేర్మెన్ గా పనిచేసినా ఆ వార్డులో సమస్యలు పరిష్కరించడంలో విఫలమైనారని విమర్శించ్చారు. వార్డులో సీసీ రోడ్లు కాని, మురికి కాల్వలు కాని లేకపోవడంతో రోడ్లపై బురద నీరుచేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బజారులలో ఇరువైపులా చెత్త చెదారం పెరిగి దోమలకు నిలయంగా మారిందని అన్నారు , ప్రజలు రోగాల బారినపడకుండా అధికారులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పైళ్ల యాదిరెడ్డి, టౌన్ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మెతుకు అంజయ్య, గుండు లక్ష్మి, చింత రంగయ్య, చింత పద్మ, మోదేల్ల అశోక్, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి వాట్సప్ గ్రూప్ ఆర్థిక చేయూత



మోత్కూర్,28ఆగస్టు (క్రాంతి న్యూస్): మున్సిపల్ కేంద్రంలో గత కొంతకాలం క్రితం ఆంజనేయ స్వామి గుడి సమీపంలో నివసిస్తున్న వృద్ధ మహిళ మెండే అండాలు నివాసంలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలడంతో ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది. దీంతో ఆ కుటుంబం నిరాశ్రయులయ్యారు. తక్షణమే స్పందించిన రాజమాత ఫౌండేషన్ సభ్యులు నిత్యావసర సరుకులు,బియ్యం,స్టవ్ అందజేశారు. స్పందించిన మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ సభ్యులు సైతం నూతన ఇంటి నిర్మాణానికి రూ.30,500 చెక్కును ఆర్థిక సహాయంగా గురువారం బాధిత వృద్ధ మహిళ అండాలు కి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యానాల దామోదర్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టులు కాయితాల నర్సిరెడ్డి, ఎస్ ఎన్ చారి ల చేతుల మీదుగా స్వయంగా అందజేశారు. ఇటీవల ప్రభుత్వం సైతం బాధితురాలికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది. ఈ కార్యక్రమంలో మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ ప్రతినిధులు ధబ్బేటి సోంబాబు, కారుపోతుల వెంకన్న, మున్సిపల్ కో ఆప్షన్ మాజీ సభ్యులు గణగాని నర్సింహా,మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు కోమటి మచ్చగిరి,జనార్దన్,మురారిశెట్టి శ్రీధర్,ఇక్కిరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రాంతి
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

# బిజెపి తెచ్చిన 2020 విద్యుత్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించుదాం!

## -మాలోతు సాగర్ ఎంసిపిఐ యు వరంగల్ నగర కార్యదర్శి

వరంగల్,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): వరంగల్ జిల్లా ఎం సిపిఐయు జిల్లా కార్యాలయం ఓంకార్ భవనం లో ఎంసీపీఐయు వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమఅమరవీరుల పోరాట దినోత్సవాన్ని స్మరిస్తూ సుంచు జగదీశ్వర్ నగర సహాయ కార్యదర్శి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు,ఈసందర్భంగా ఎంసిపిఐయూ వరంగల్ నగర కార్యదర్శి మాలోతు సాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బషీర్ బాగ్ విద్యుత్ ఉద్యమ నెత్తుటి గాయానికి 25 సంవత్సరాలు అని సాగర్ గుర్తు చేశారు. ఆనాడు కమ్యూనిస్టులు నాయకత్వంలో పెద్ద ఉద్యమాలు చేయబట్టే, విద్యుత్ రంగాన్ని ప్రైవేటుకు సంస్థలను అమ్మకుండా ఆపగలిగాము.అందుకే ఆనాటి విద్యుత్ పోరాటస్ఫూర్తితో తిరిగి ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని సాగర్ అన్నారు. ఆనాడు ప్రపంచబ్యాంకు సంస్కరణలలో భాగంగా విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి తొలుత ఏపీఎస్ఈబీని మూడు ముక్కలుగా చేసారు. నాలుగేండ్ల పాటు ప్రతి సంవత్సరం15 శాతం విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ఒప్పందాలు జరిగాయి. అందులో భాగంగా మొదటి దఫా ఛార్జీల వడ్డన 2000 సంవత్సరంలో జరిగింది. మిలీనియం ప్రారంభ సంవత్సరంలో వీటికి వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తొమ్మిది వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటం ప్రారంభమైంది.వినూత్నమైన పోరాటానికి రూపకల్పన జరిగింది.బిజిలీ బంద్ రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణంగా గంటపాటు రాత్రిపూట నిర్వహించారు.ప్రజా బ్యాలట్లో లక్షలాదిమంది పాల్గొన్నారు. 99శాతం మంది విద్యుత్ ఛార్జీలపెంపును వ్యతిరేకించారు .మంత్రుల ఘెరావ్లు జరిగాయి.వీటికి పరాకాష్టగా 2000 ఆగస్టు 28న చలో అసెంబ్లీ కార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమాన్ని మరో జలియన్వాలాబాగ్ చేయాలని ప్రభుత్వం చూసింది.బషీర్ బాగ్ వద్ద ప్రదర్శనను అడ్డుకుని బుల్లెట్ల వర్షంకురిపించింది.పదుల సంఖ్యలోతూటాలు దూసు కెళ్ళాయి.వందల సంఖ్యలో తీవ్రంగా గాయాల పాలయ్యారు.రామకృష్ణ, విష్ణువర్ధన్,బాలస్వామి అమరులయ్యారు. అమరుల త్యాగం వృథా కాలేదు. విద్యుత్తు ప్రైవేటీకరణ ఆగిపోయిందంటే అది "అమరుల త్యాగ ఫలితమే' నేటికీ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందుతున్నదంటే ఆఉద్యమ ఫలమే.గృహ యూనిట్ ధర రు.15కి మించి పెరిగిపోయేది.బలహీన వర్గాలకు,పేదల కాలనీలకు విద్యుత్ సరఫరా,మంచినీటి సరఫరాలకు,స్థానిక సంస్థలకు ఇస్తున్న రాయితీలకు కారణం ఆనాటి నుండి,నేటివరకు విద్యుత్ బోర్డు మూడు ముక్కలైనా ప్రభుత్వరంగంలో ఉండటమే కారణం.లేదంటే ఈ వెసులు బాట్లు ఉండేవా? వ్యవసాయ రంగం,రైతాంగం వెనుకబడిన ప్రాంతాలలో పూర్తిగా దివాళా తీసేది తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులన్నీ విద్యుత్ పథకాలే. ఈ పరిస్థితిలో తెలంగాణ వ్యవసాయరంగ భవిష్యత్తు ఊహించగలమా?విద్యుత్ ధరలు పెరిగితే దేశంలో అన్ని వస్తువు ధరలు పెరుగుతూనే ఉంటాయి.ప్రజల పెట్టుబడి, కార్మికుల శ్రమతో నిర్మించుకున్న ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థలను కారుచౌకగా కొనుగోలు చేయడానికి,ప్రభుత్వాలను దళారులుగా వాడుకో వడానికి పెట్టుబడిదారులు తెగబడుతున్నారు.ఈ కీలకమైన రంగాన్ని ఆదానీ, అంబానీలకు అప్పగించ దానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెగబడింది.ఆనాడు విద్యుత్తు రాష్ట్రాల జాబితాలో ఉండేది కాబట్టి ఎక్కడికక్కడ ప్రజలు ప్రతిఘటించి పోరాడారు. ఆనాటి విద్యుత్తు ఉద్యమం దేశానికే ఆదర్శంగా నిలిచింది. కానీ నరేంద్రమోడీ ప్రభుత్వం




విద్యుత్తును కేంద్ర జాబితాలోకి తీసుకుంటూ చట్టాలు చేసింది.చమురు క్షేత్రాలను (సముద్రాన్ని), బొగ్గు క్షేత్రాలను, గ్యాస్ వనరులను బడా కార్పొరేట్లకు దోచిపెట్టడానికి చట్టాలలో అనేక మార్పులు చేసింది.సింగరేణి లాంటి ప్రభుత్వరంగ సంస్థలకు క్రమక్రమంగా బొగ్గు క్షేత్రాలు లేకుండా చేసే ప్రక్రియ ప్రారంభమైంది.వ్యవసాయరంగంలో విద్యుత్ వినియోగానికి, మోటర్లకు మీటర్లు బిగించాలని రాష్ట్రాలకు సర్క్యులర్ జారీ చేసింది. కేంద్ర సూచించిన విద్యుత్ సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే రుణాలు పొందే విధానం రూపొందించింది. బిజేపీయేతర ప్రభుత్వాలు తమ ఆదేశాలను పాటించకపోతే వారికి ప్రోత్సహకాలు ఉండవనే సంకేతాలు పంపింది కేంద్రం, విద్యుత్ సంస్కరణల పేరుతో రాష్ట్రాలపై బెదిరింపులు, ఆంక్షలు పెంచింది అని అయన అన్నారు,పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు పెరిగినట్లుగా విద్యుత్ ఛార్జీలు కూడా నిరంతరం పెరుగుతూనే ఉండే ప్రమాదాన్ని కేంద్రంలోని బీజేపీ – ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం ముందుకు తెచ్చింది. 2020 విద్యుత్ సవరణ చట్టం ప్రకారం విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు అన్నీ ప్రైవేటువారికి కారుచౌకగా అప్పగించడానికి, ప్రైవేట్ విద్యుత్ ఉత్పత్తిదారులైన రిలయన్స్ అదానీ వంటి కంపెనీలకు లాభాలు వచ్చేవిధంగా విద్యుత్ ఛార్జీలను నిర్ణయించేలా విధానం రూపొందించింది. 20శాతానికి మించి సబ్సిడి ఇవ్వరాదని నిర్ణయించింది. వ్యవసా యానికి వినియోగించే మోటార్లు అన్నిటికీ స్మార్ట్ మీటర్లు బిగించాలనీ, రీడింగ్ ప్రకారం ఏ నెలకానెల ముందుగానే బిల్లులు చెల్లించే పద్ధతి పెట్టాలనీ, ఉచిత విద్యుత్ స్థానంలో నగదు బదిలీ పథకం "పెట్టుకోవాలనీ బీజేపీ–ఆర్ఎస్ఎస్ కేంద్రప్రభుత్వం సూచించింది. 11 రాష్ట్ర ప్రభుత్వాలు, దేశంలోని 500 రైతుసంఘాలు వ్యతిరేకించాయి,అత్యంత కీలకమైన విద్యుత్ంగం దేశమంతటా ప్రైవేటు వ్యక్తుల స్వంత ఆస్తిగా మారిపోతే మొత్తం దేశ ప్రజల భవిష్యత్తే అంధకారంగా మారిపోతుంది. చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలు, వ్యవసాయ రంగం, సామాజిక న్యాయం, త్రాగునీటి పథకాలు అన్నీ సంక్షోభంలోకి నెట్టబడతాయి. అయితే ఆదానీ, అంబానీ. అందుకే ఆనాటి విద్యుత్ పోరాట స్ఫూర్తితో తిరిగి ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని సాగర్ అన్నారు,ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు వరంగల్ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి ఎగేని మల్లికార్జున్ ఐత నాగేష్ నగర కమిటీ సభ్యులు గణిపాక ఓదెలు ఎండి మహబూబ్ పాషా సింగారపు దాసు మాలి ప్రభాకర్ ఏ నర్సయ్య ఆర్ ఐలయ్య బాపు రామస్వామి నగర నాయకులు బజ్జ కోటేశ్వర్ అల్లాడి యాకయ్య దామెర రమేష్ రాజు జమునమ్మ తదితరులు పాల్గొన్నారు

# బషీర్ బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల ఆశయ సాధన కోసం పోరాటాలు కొనసాగిస్తాం

## సిపిఐ, సీపీఎం కార్యదర్శులు బందు మహేందర్, ఎండి యాకూబ్



తొర్రూరు,28 ఆగస్టు (క్రాంతిన్యూస్): మండలం కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ,సిపిఐఎం ఎండి యాకూబ్, బంధు మహేందర్ సంయుక్తంగా మాట్లాడుతూ ఈ రోజుకి బషీర్బాగ్ విద్యుత్ పోరాటం జరిగి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంలో అమరులైన వీర విప్లవయోధులను స్మరిస్తూ వారికి ఘనమైన నివాళి అర్పిస్తున్నాము. వారి త్యాగాల వల్లే విద్యుత్ సంస్కరణల వ్యతిరేక పోరాటం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచింది.2000సం లో కమ్యూనిస్టు పార్టల ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీ లను తగ్గించాలని,,ప్రజా వ్యతిరేక సంస్కరణలను రద్దు చేయాలని అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నెలల పాటు అనేక రూపాల్లో చారిత్రాత్మక పోరాటం సాగించి చలో హైదరాబాద్ కార్యక్రమంలో లక్షలాదిగా తరలి వచ్చిన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను చూసి ఉద్యమాన్ని అణిచివేయాయాలనే కుట్రలో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో బషీర్బాగ్లో లో జరిపిన పోలీస్ కాల్పుల్లో వేల మందికి లాఠి దెబ్బలు, వందల మందికి తూటాలు దిగి ,కామ్రేడ్ బాలస్వామీ, కామ్రేడ్ రామకృష్ణ, కామ్రేడ్ విష్ణువర్ధన్ రెడ్డి లు అమరులై నేటికీ సరిగ్గా 25 ఏళ్ళు అవుతున్న సందర్భంగా వారికి ఘనణమైన నివాళి అర్పిస్తూ, స్మరిస్తూ వారి ఆశయ సాధనలో పయనిద్దామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, సిపిఎం మండల నాయకులు వెంకట్ రెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి ముద్దరబోయిన వెంకన్న, పసుల యాకయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు

# పెద్దవంగరమండలంలో ని కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్



పెద్దవంగర,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): మండలంలోని కాన్వాయిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ కాసాని వెంకన్న, మాజీ వార్డ్ మెంబర్ కాసాని వీరయ్య అనిత, యాదవ సంఘం అధ్యక్షుడు కాసాని బుచ్చయ్య, సీనియర్ నాయకులు కాసాని శ్రీనివాస్, కాసాని పెద్ద బుచ్చయ్య, పనికర రాజాలు సుమారుగా 50 మందితో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారుఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పాలకుర్తి నియోజకవర్గ బి.ఆర్.యస్ పార్టీ నాయకులు పాకనాటి సునీల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు శ్రీరాం సుధీర్, మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, మండల ఉపాధ్యక్షుడు జలగం సత్యనారాయణ, మండలం డీలర్ల సంఘం అధ్యక్షులు ముత్యం ఆంజనేయులు, మాజీ పార్టీ కార్యదర్శి చెన్న ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య పేద మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం.



ఖమ్మం,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చందర్రావు ఆధ్వర్యంలో, ఖమ్మం నగరంలోని ప్రముఖ ఆర్యవైశ్య రియల్ ఎస్టేట్ వ్యాపారి కేసా సత్యం– వాణి దంపతులు, వారి కుమారులు కళ్యాణ్ కుమార్ – ఝాన్సీ, హరీష్ కుమార్ – మౌనిక ల, ఆర్థిక సహకారంతో, ఖమ్మం జిల్లాలోని పదిమంది పేద మెరిట్ ఆర్యవైశ్య విద్యార్థులకు, ఒక్కొక్క విద్యార్థికి 5,000 రూపాయలు చొప్పున మొత్తం 50 వేల రూపాయలను, స్కాలర్షిప్ లను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ , ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి , ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు విన్నమూరి వెంకట సుబ్బారావు , రాయపూడి బలరామమూర్తి, మీడియా కమిటీ చైర్మన్ కొత్తూరు రమేష్ , విద్యా కమిటీ నుండి గుంటుపల్లి వెంకటేశ్వరరావు , వేమిశెట్టి మోహన్ దాస్ , ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి రాయపూడి రవికుమార్ , వర్కింగ్ ప్రెసిడెంట్ మా శెట్టి వరప్రసాద్, కోశాధికారి రాయపూడి జయరాం, ఉపాధ్యక్షులు కేసా వెంకట గురునాథం , కోడుమూరు భద్రయ్య , వెంకటేష్ మరియు ఇతర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పసుమర్తి సీతాచందర్రావు మాట్లాడుతూ, ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి చదువు ఎంతో అవసరమని చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని, అలాంటి చదువు కోసం పెద్దమనసుతో, ఆర్థిక సహాయం అందించిన, కేసా సత్యం కుటుంబానికి ధన్యవాదాలు తెలుపుతూ, వారి కుటుంబానికి వాసవి మాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.

# వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న గీసుకొండ ఎస్సై కుమార్



గీసుకొండ,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): మండలంలోని కోట గండి వద్ద ఎస్సై కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీ నిర్వహించారు. తనిఖీలో ఎస్సై కుమార్ పలు సూచనలు చేశారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, వెహికల్ ఇన్సూరెన్స్, మరియు ఆర్సి పేపర్లు కలిగి ఉండాలని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లు 18 సంవత్సరాల లోపు వారు వాహనం నడిపితే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క వాహన తనిఖీలో కానిస్టేబుల్స్ సిబ్బందితో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఈ రోజు 58 వ డివిజన్ పరిధిలోని స్నేహ నగర్ లో అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసారు.గడిచిన కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నగరంలో అత్యవసర ప్రాంతాలకు గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు, నివారణ చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే నాయిని అన్నారు.ఏబీసీ లుగా పనులను గుర్తించి ఒక్కటిగా చేస్తున్నామని తెలిపారు. వర్షాలలో సైతం నగరంలో ఒకటి రెండు ప్రాంతాలలో తప్ప ఎటువంటి ఇబ్బందులు లేవని ప్రతి కార్యక్రమంలో ప్రజల సహకారం వలనే సాధ్యమైందని అన్నారు. నిన్నటి నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ మేరకు 57వ డివిజన్ గోకుల్ నగర్ ప్రాంతంలో నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి ప్రాంతాలను పరిశీలించారు. వరద ప్రవాహానికి అడ్డుగా ఉండే ప్రాంతాలకు గుర్తించి పరిష్కార మార్గాలను చూడాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజలు.



కుత్బుల్లాపూర్,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం గణపతి ఉత్సవాల భాగంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం,దరిపల్లి లో ఘనంగా బీటెక్ ఓరియంటేషన్ ప్రోగ్రాం



## నిర్వహణ.

ఖమ్మం,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కాలేజీలో, ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డ్రగ్స్ అవేర్నెస్ కోఆర్డినేటర్ మానస, టేకులపల్లి జ్యోతిబాపూలే, ప్రిన్సిపల్ రత్న బాయ్, అలాగే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు డేర్ కాలేజ్ ఒక మార్గదర్శక వేదిక. విద్యార్థుల విజయమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ముఖ్య అతిథి డ్రగ్స్ అవేర్నెస్ కోఆర్డినేటర్ మానస మాట్లాడుతూ, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటేనే, విజయ శిఖరాలను అందుకోగలరు అని సందేశం ఇచ్చారు. జ్యోతిబాపూలే ప్రిన్సిపల్ రత్న బాయ్ మాట్లాడుతూ, క్రమశిక్షణతో కూడిన విద్య డేర్ కాలేజీలోనే సాధ్యమవుతుంది. అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సి.ఎస్.ఇ హెచ్.ఓ.డి ప్రియాంక, ఈ.సి హెచ్.ఓ.డి మానస రాజు, ఏ.వో చిరంజీవి, డి.డి.యూ జీ.కె.వై ఇన్చార్జి శ్రీనివాస్ మరియు ప్రసాద్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, సి.ఎస్.ఇ హెచ్.ఓ.డి ప్రియాంక, ఈ.సి.ఈ హెచ్.ఓ.డి మానస, కళాశాల ఏవో చిరంజీవి, డి.డి.యు జి.కే.వై ఇన్చార్జి శ్రీనివాస్ మరియు ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్ మరియు యు.బి.ఏ కోఆర్డినేటర్ శిరీష, వివిధ విభాగాల అధిపతులు శ్రీను, వెంకట్రావు, పుల్లయ్య, రవికుమార్, రవి, కళాశాల సిబ్బంది ప్రసన్న, శ్రీనివాస్, శ్రావణి, మమత, రహమతుల్లా, రాంబాబు, సాదిక్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మీనూ సింగ్ కు "గ్రహలక్ష్మి మిసెస్ ఇండియా 2025" కిరీటం

## న్యూఢిల్లీలో అంగరంగ వైభవంగా పోటీలు

- 35 నుంచి పోటీల గ్రహలక్ష్మి నిర్వహణ
- "రేడియంట్ స్కిన్" , "బెస్ట్ డ్రెస్డ్" టైటిల్స్ కూడా దక్కించుకున్న మీనూ
- "ఇది గౌరవమే కాక బాధ్యత కూడా" - మీనూ సింగ్



**న్యూఢిల్లీ,28 ఆగస్టు( క్రాంతిన్యూస్ ):** హైదరాబాద్‌కు చెందిన ఇంజినీర్, సోషల్ వర్కర్, మోడల్ మీనూ సింగ్ ప్రతిష్టాత్మకమైన గ్రహలక్ష్మి మిసెస్ ఇండియా 2025 కిరీటాన్ని దక్కించుకున్నారు. న్యూఢిల్లీలోని మయూర్ ఇటీవల విహార్ క్రౌన్ ప్లాజా హోటల్‌లో అంగరంగ వైభవంగా జరిగిన వేడుకలో ఆమెకు ఈ బిరుదు లభించింది. మహిళల ఆత్మవిశ్వాసం, ప్రతిభను వెలుగులోకి తీసుకురావడంలో 35 ఏళ్ల సంప్రదాయం కలిగిన దేశంలో అగ్రగామి మహిళా పత్రిక గ్రహలక్ష్మి ఈ పోటీలను నిర్వహించింది. ప్రధాన కిరీటంతో పాటు మీనూ సింగ్‌కి లా పింక్ నేచురల్ స్కిన్‌కేర్ అందజేసారు. "రేడియంట్ స్కిన్" టైటిల్, అలాగే "బెస్ట్ డ్రెస్డ్" టైటిల్స్ కూడా లభించాయి. ఈ సందర్భంగా మీనూ సింగ్ ఆనందం వ్యక్తం చేస్తూ –"ఈ కిరీటం నాకెంతో గౌరవం, గర్వకారణం. ఇది వ్యక్తిగత విజయమే కాకుండా, స్త్రీ శక్తిని ప్రేరేపించే బాధ్యత కూడా. ఈ వేదిక ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకువచ్చి, మహిళల సాధికారతకు తోడ్పడాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. హైదరాబాద్ తరపున జాతీయ స్థాయిలో ఈ ఘన విజయాన్ని సాధించిన మీనూ సింగ్‌కు పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ మీర్పేట్ లో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణ

## స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్



ఉప్పల్,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ) కార్యక్రమంలో పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో రాజ్యాధికార దిశగా అడుగులు వేద్దాం.. బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహాన్ని మల్లాపూర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన కౌండిన్య యువజన సంఘం వారికి నా శుభాకాంక్షలు... పాపన్న గౌడ్ మన గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వీరుడు... పాపన్న గౌడ్ పౌరుషానికి, మన జాతి ఆత్మగౌరవానికి ప్రతీక. సర్దార్ పాపన్న చరిత్ర మన జాతికే గర్వకారణం. సామాన్యుల సాహసానికి ఎల్లలు ఉండవు అని నిరూపించిన వారు ఆయన. ఆయన చరిత్ర వింటుంటే రోమాలు నిక్కబొడుస్తాయి. ఆనాడే ఆయన అంతటి పోరాటం చేశారు.. రాజుకు వ్యతిరేకంగా మాట్లాడితే చీకటి గదిలో వేసి చిత్రహింసలు పెట్టిన రోజులు అవి, వారినే ఓడించి గోల్కొండ కోటను పరిపాలన చేశారు... ఆనాటి నిరంకుశత్వానికి, ప్రజల హింసకు వ్యతిరేకంగా గొప్పగా పోరాడిన మహనీయుడు ఆయన... మహనీయుల విగ్రహాలు పెట్టడం, జయంతి ఉత్సవాలు, వర్ధంతులు మొక్కుబడి కోసం చేసుకోము.. వారి జీవితాలనుంచి స్ఫూర్తి పొందేందుకు చేసుకుంటాము... ఈ చౌరస్తాలో పెట్టిన మహనీయుల విగ్రహాలు ఒక్కొక్కరిది ఒక్కో చరిత్ర.. మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి భాయి పూలే, డా. బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ ఎంతోమంది గొప్పవారి త్యాగం మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రాలు రాజ్యాంగం.... రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తున్నామంటే దానికి కారణం వారే... గౌడ జాతి గొప్పదనాన్ని, పోరాట స్ఫూర్తిని, త్యాగాల చరిత్రను రాబోయే తరాలకు అందించడానికి మనందరం కృషి చేయాలి... సర్దార్ పాపన్న గౌడ్ జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం... ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్, ఉప్పల్ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న సంఘం అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, మాజీ బిఆర్ఎస్ కార్పొరేటర్ గొల్లూర్ అంజన్న, కొత్త రవి మల్లికార్జున్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటా కృష్ణ, గజ్జల సత్యరాజ్ గౌడ్, ఎస్ ఎస్ పి ఎస్ రాష్ట్ర ఆర్గనైజర్ అధ్యక్షులు మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు శైలేష్ రెడ్డి, మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ అధ్యక్షులు రాంప్రదీప్, బాలరాజ్ గౌడ్, దిలీప్ గౌడ్, సాయి గౌడ్, నితీష్ బాబు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# 19 వ డివిజన్ లో పారిశుధ్య కార్యక్రమాలలో పాల్గొన్న కార్పొరేటర్ చామకూరి.



ఖమ్మం,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, డివిజన్ లో పలుచోట్ల ఇంటింటికి తిరిగి, మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే వర్షాల కారణంగా రోడ్ల పై నిల్వ ఉన్న మురికి నీటిని, మున్సిపాలిటీ సిబ్బంది సాయంతో, గాడి కొట్టి వెళ్ళగొట్టడం జరిగింది.19 వ డివిజన్ ప్రజలు కార్పొరేటర్ చామకురి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య,19 వ డివిజన్ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్



ఆగస్టు 28 రామగుండం క్రాంతిన్యూస్ ,గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీంతో ఆసుపత్రి వర్గాలు ఒక్కసారిగా హడలిపోయాయి. ఆసుపత్రిలో ఉన్న అన్ని విభాగాలను ఆయన పరిశీలించారు. వివిధ విభాగాలలో ఉన్న పేషంట్లను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వైద్యం ఏ విధంగా అందుతుందని పర్యవేక్షించారు. దీంతో ఆసుపత్రి వర్గాలు ఒక్కసారిగా చెమటలు కక్కుకున్నాయి. ఆసుపత్రి రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజు వెంటనే ఎమ్మెల్యేను కలిసి అన్ని విభాగాలను చూపించారు. ఆస్పత్రి లో ఉన్న పరిస్థితులను ఎమ్మెల్యే కు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికి వైద్యపరంగా ఇబ్బందులు ఉండకూడదని ఖరాఖండిగా వైద్యులకు సూచించారు. 24 గంటలు వైద్య సేవలు అందించాలని వైద్యులకు, ఆసుపత్రి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కొత్తగా నిర్మాణం జరుగుతున్న ఆసుపత్రి భవన నిర్మాణాలను పరిశీలించారు. పూర్తి నాణ్యతతో నిర్మాణపు పనులు జరగాలని సదరు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి జాప్యం జరిగిన... లోపాలు జరిగిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ లో స్థానిక డి వై ఎస్ ఓ ఆఫీసు యందు భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాల ఎస్ జి ఎఫ్ మండలాల కన్వీనర్లకు ఎస్ జి ఎఫ్ జనరల్ సెక్రెటరీ లావుడియా జైపాల్ అధ్యక్షతన సమావేశమై ఎస్ జి ఎఫ్ మండల స్థాయి అండర్ 14 మరియు అండర్ 17 సంవత్సరాల బాలబాలికలకు వేరువేరుగా కబడ్డీ ఖో ఖో,వాలీబాల్ , క్రీడా అంశాల యందు ఎంపిక పోటీలు మరియు టోర్నమెంట్ నిర్వాణకు చర్చించి సెప్టెంబర్ నెలలో 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహించాలని మరియు జోనల్ లెవెల్ టోర్నమెంట్ కం సెలక్షన్ 15 నుండి 19 తేదీ వరకు నిర్వహించాలని హాజరైన కన్వీనర్లు మరియు డి వై ఎస్ ఓ సమక్షంలో నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో డి వై ఎస్ ఓ సిహెచ్ రఘు జోనల్ ల కన్వీనర్లు ఎస్. రమేష్ టీ. రాజయ్య జి. విజిత . రాజయ్య . విజయలక్ష్మి మరియు మండల కన్వీనర్లు ప్రతా ప్ సరిత సాంబమూర్తి శ్రీ కోటి పృథ్వీరాజ్ జ్యోతి యోగానంద స్వామి అన్వర్ పాషా సాంబరాజు మొదలగును పాల్గొనడం జరిగింది

## పెయిన్ కిల్లర్స్, యాంటీ బయాటిక్స్ కలిపి వాడేస్తున్నారా..?

# మీ హెల్త్ మరింత రిస్క్‌లో పడ్డట్లే..!



హెల్త్ న్యూస్,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): ఏదైనా అనారోగ్యం కారణంగా యాంటీ బయాటిక్స్ వాడుతున్నవారు, అదే సందర్భంలో పెయిన్ కిల్లర్స్ కూడా వాడాల్సి వస్తే బీ కేర్‌ఫుల్ అంటున్నారు వైద్య నిపుణులు ఎందుకంటే.. ఇవి రెండూ ఒకేసారి వాడితే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. సాధారణంగా ఉపయోగించే నొప్పి నివారణ ఔషధాలు వంటివి బ్యాక్టిరాయాను యాంటీ బయాటిక్స్‌కు మరింత నిరోధకంగా మార్చగలవని ఈ- కోలి బ్యాక్టీరియాపై జరిపిన ప్రయోగ శాల అధ్యయనంలో గుర్తించారు.

పరిశోధనలో భాగంగా పరిశీలించినప్పుడు ఓవర్-ది-కౌంటర్ ఔషధాలు బ్యాక్టీరియల్ మ్యుటేషన్‌లను పెంచాయని, సిప్రోఫ్లాక్సాసిన్ అనే యాంటీబయాటిక్‌కు నిరోధకతను బలోపేతం చేశాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే,, ఈ బ్యాక్టీరియా ఇతర బహుళ యాంటీబయాటిక్ తరగతులకు కూడా నిరోధకతను పొందింది. నొప్పి నివారణ ఔషధాలు, యాంటీబయాటిక్స్ ఒకేసారి ఉపయోగించినప్పుడు ఈ ప్రభావం అత్యంత బలంగా ఉంటున్నది. ఇది బహుళ ఔషధాలను ఏకకాలంలో తీసుకునే రోగులకు తీవ్రమైన ఆందోళన కలిగిస్తుంది.

తాజా ఆవిష్కరణ యాంటీబయాటిక్స్ మాత్రమే కాకుండా, రోజువారీ ఔషధాలు కూడా సూపర్‌బగ్‌లకు వ్యతిరేకంగా, ప్రపంచవ్యాప్త పోరాటంపై ప్రమాదకరమైన ప్రభావాన్ని చూపగలవని స్పష్టం చేసినట్లు అధ్యయనం పేర్కొన్నది. నాన్-యాంటీబయాటిక్ ఔషధాలు యాంటీ బయాటిక్ నిరోధకతను ఎలా ప్రభావితం చేస్తాయనే దానిపై అత్యవసర దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఇది హైలైట్ చేస్తుందని వెల్లడించింది. కాబట్టి ఔషధాలు పెయిన్ కిల్లర్స్, అలాగే యాంటీ బయాటిక్స్ ఒకే సందర్భంలో వాడకూడదని, అలా వాడాల్సి వస్తే వైద్య నిపుణుల సలహా మాత్రం తప్పక తీసుకోవాల్సిందేనని పరిశోధకులు సూచిస్తున్నారు.

# జీలకర్ర నీళ్లను రోజూ పరగడుపునే తాగితే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!

హెల్త్ న్యూస్,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): జీలకర్ర మనందరి ఇళ్లలోనూ ఉంటుంది. దీన్ని ఎంతో కాలంగా వంట ఇంటి పదార్థంగా ఉపయోగిస్తున్నారు. జీలకర్రను రోజూ మనం వంటల్లో వేస్తుంటాం. ఇది చక్కని సువాసనను కలిగి ఉంటుంది. జీలకర్రను తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే దీన్ని నేరుగా తినలేరు. కానీ జీలకర్రను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఉదయం పరగడుపునే తాగవచ్చు. రోజూ ఉదయం పరగడుపునే జీలకర్ర నీళ్లను ఒక కప్పు మోతాదులో తాగాల్సి ఉంటుంది. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. జీలకర్రలో కుమినాల్డిహైడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. పరగడుపునే జీలకర్ర నీళ్లను తాగడం వల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.



కొవ్వు కరిగి బరువు తగ్గుతారు..

జీలకర్ర నీళ్లను సేవిస్తుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు జీలకర్ర నీళ్లను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ నీళ్లను తాగితే ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. జీలకర్ర నీళ్లను సేవించడం వల్ల శరీరంలో ఉన్న టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. జీలకర్ర నీళ్లను తాగుతుంటే లివర్, కిడ్నీలు సైతం శుభ్రంగా ఉంటాయి. ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి. మూత్రాశయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి.

రోగ నిరోధక వ్యవస్థకు

జీలకర్రలో ఐరన్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీని వల్ల ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. శరీరం వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. జీలకర్రలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. జీలకర్రలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. ముఖ్యంగా మొటిమలను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. దీంతో ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తొలగిపోతాయి. జీలకర్ర నీళ్లను రోజూ తాగుతుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం.. ఈ నీళ్లను తాగితే శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

ఎవరు తాగకూడదు..?

జీలకర్ర నీళ్లు బీపీని తగ్గించడంలో సహాయం చేస్తాయి. కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరైడ్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. దీని వల్ల రక్త నాళాల్లోని అడ్డంకులు తొలగిపోతాయి. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. ఇక జీలకర్ర నీళ్లను మరీ అతిగా తాగకూడదు. ఒక కప్పు మోతాదులోనే సేవించాలి. లేదంటే కడుపులో మంట వచ్చే అవకాశం ఉంటుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కూడా ఈ నీళ్లను తాగకూడదు.

# మైండ్ పీస్ కావాలంటే వీరి నుంచి డిస్టెన్స్ మెయింటైన్ చేయండి!



హెల్త్ న్యూస్,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): మన జీవితంలో సంతోషంగా, ప్రశాంతంగా ఉండటానికి సరైన వ్యక్తులు, స్నేహితులు, పరిచయాలు ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మన చుట్టుపక్కల ఉన్న ప్రతి వ్యక్తి మనకు మంచి అనుభూతులు ఇవ్వడు. కొందరు మనసు స్నేహం చేస్తే ఉల్లాసంగా ఉంటుంది, మరికొందరి మనసు ఆందోళన, ఆవేదనతో నిండుతుంది. అందుకే, కొన్ని వ్యక్తుల దగ్గరకి ఎప్పుడూ వెళ్లకూడదని నిపుణులు సూచిస్తున్నారు.

తమ ఎదుగుదల చూసి ఓర్వలేని వ్యక్తులు:

మన జీవితంలో ప్రతి ఒక్కరూ ఒకేసారి విజయం సాధించరు. కానీ కొంతమంది ఇతరుల విజయం, పురోగతిని అసహనం చూసి, దానికి చెడు మాటలు చెబుతారు. ఇలాంటి వ్యక్తుల దగ్గర స్నేహం చేయడం ద్వారా మనకు నష్టమే జరుగుతుంది. అందుకే, వారిని దూరంగా ఉంచడం మంచిది.

గౌరవం ఇవ్వని కుటుంబాలు:

మనిషి జీవితంలో గౌరవం అనేది చాలా ముఖ్యమైన విషయం. ఎవరైనా మనతో ఆప్యాయంగా, మర్యాదగా మాట్లాడితే మనసు ప్రశాంతంగా ఉంటుంది. కానీ కొందరి ఇళ్లలోకి వెళ్ళినప్పుడు, మనపై కనీస గౌరవం చూపని పరిస్థితులు ఎదురవుతాయి. ముఖ్యంగా వారి పిల్లలు అసభ్యంగా ప్రవర్తించడం, పెద్దలు పట్టించుకోకపోవడం మనలో నిరుత్సాహాన్ని కలిగిస్తుంది. ఆ ఇంట్లో ఉన్న వాతావరణం కూడా మనకు అసౌకర్యంగా అనిపిస్తుంది. ఇలాంటి సందర్భాల్లో "సరే, ఒక్కసారి వెళ్లి వస్తే పర్లేదు" అని అనుకోవద్దు. ఎందుకంటే ఈ అనుభవాలు మన ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తాయి. వారు మన పై చూపుతున్న ఈ నిర్లక్ష్యం వెనుక, వారి మనసులో మన గురించి ఉన్న ప్రతికూల భావన దాగి ఉండవచ్చు. కాబట్టి గౌరవం లేని చోట ఉండడం కంటే, దూరంగా ఉండటం మంచిది.

ఆత్మగౌరవం లేని వ్యక్తులు:

జీవితంలో డబ్బు సంపాదించడం ఎంత ముఖ్యమో, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం అంతకంటే ముఖ్యమైనది. మనకు గౌరవం లేని చోట ఎంత సౌకర్యాలు ఉన్నా, ఎంత రుచికరమైన ఆహారం ఉన్నా, మనసుకు శాంతి ఉండదు. కొంతమంది వ్యక్తులు మనతో అవమానంగా ప్రవర్తిస్తారు, మాటల్లో చిన్నచూపు చూపిస్తారు. అటువంటి వ్యక్తులతో కలిసి తినడం, సమయం గడపడం అనవసరమైన కష్టాలకే దారితీస్తుంది. ఎందుకంటే గౌరవం లేని చోట ఉండడం వల్ల మనలో ఆత్మవిశ్వాసం తగ్గిపోతుంది. కాబట్టి ఎప్పుడూ గుర్తుంచుకోవాల్సింది ఏమిటంటే %-% ఆత్మగౌరవం అనేది మన ఆనందానికి పునాది. అది క్షీణించే పరిస్థితులు ఎదురైతే, వెనక్కి తగ్గడమే మంచిది. మనసు ప్రశాంతంగా ఉండేది గౌరవం ఉన్న వాతావరణంలోనే.


గ్రూప్ ప్రెజెన్స్‌లో గౌరవం ఇచ్చని వ్యక్తులు:

ప్రతి మనిషికి గౌరవం చాలా అవసరం, ముఖ్యంగా ఇతరుల సమక్షంలో. కానీ కొంతమంది వ్యక్తులు పైకి స్నేహపూర్వకంగా కనిపించినా, గ్రూప్‌లో మనపై చిన్నచూపు చూపిస్తారు, మాటలతో కించపరుస్తారు. ఈ విధమైన ప్రవర్తన మన ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది, మానసిక ఒత్తిడిని కలిగిస్తుంది. ఇలాంటి వ్యక్తులతో స్నేహం కొనసాగించడం అనవసరమైన బాధలు తెచ్చిపెడుతుంది. ఎందుకంటే గౌరవం అనేది ఎప్పుడూ దొరకాల్సిన హక్కు, అది ఇతరుల సమక్షంలో లభించకపోతే మన సంబంధాలు విషపూరితమవుతాయి.

హేళన, అపవాదం చేసే వ్యక్తులు:

కొంతమంది వ్యక్తులు మాటలతోనే ఎదుటి వారికి తీవ్ర ఆవేదన కలిగిస్తారు. వారి మాటలు కత్తిలా గుచ్చుకుంటాయి, ఒక్కోసారి మనసు బలహీన పరుస్తాయి. వీరు ఎప్పుడు ఇతరులను హేళన చేయడం, అపవాదం చేయడం తమ అలవాటుగా మార్చుకున్న వారు. ఇలాంటి వారితో దగ్గర కావడం ప్రమాదకరం. ఎందుకంటే ఈ రకమైన సంబంధాలు మానసిక ఒత్తిడి, నిరుత్సాహం మాత్రమే కలిగిస్తాయి. మన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసం వీరిని దూరంగా ఉంచాలి. జీవితంలో గౌరవం ఇవ్వని, ఎప్పుడు కించపరచే వ్యక్తులతో సంబంధాలు కొనసాగిస్తే, అది మన శాంతిని, సంతోషాన్ని దెబ్బతీస్తుంది.కాబట్టి గుర్తుంచుకోండి - మన మనసుకు గౌరవం ఇచ్చే వారే మన చుట్టూ ఉండాలి.

# పాలను అసలు ఏ సమయంలో తాగాలి..? ఏయే సమస్యలు ఉన్నవారు పాలను తాగకూడదు..?



హెల్త్ న్యూస్,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): పాలలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే పాలను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. కనుకనే పాలను రోజూ తాగాలని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతుంటారు. ఎన్నో సంవత్సరాల నుంచి మానవులు తమ ఆహారాల్లో పాలను భాగంగా చేసుకున్నారు. అందుకనే గేదెలు, ఆవులను పెంచుతున్నారు. పాలలో ఉండే అనేక రకాల విటమిన్లు, మినరల్స్ మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. పాలలో క్యాల్షియం, విటమిన్ డి అధికంగా ఉంటాయి. ఈ రెండింటి కాంబినేషన్ ఉండే ఆహారాల్లో పాలు ప్రథమ స్థానంలో నిలుస్తాయని చెప్పవచ్చు. ఎందుకంటే విటమిన్ డి తగినంత లభిస్తేనే దాని ద్వారా ఆహారంలో ఉండే క్యాల్షియంను శరీరం శోషించుకుంటుంది. కనుక ఈ రెండు ఉండే పాలను తాగితే ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి.

ఎముకల దృఢత్వానికి..

పాలను తాగడం వల్ల దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. దంతాల నొప్పులు తగ్గిపోతాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధ వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. వృద్ధాప్యంలోనూ ఎముకలు బలంగా ఉంటాయి. పాలను తాగడం వల్ల ప్రోటీన్లు అధికంగా లభిస్తాయి. ఇవి కండరాలకు మరమ్మత్తులు చేస్తాయి. కండరాల నిర్మాణానికి సహాయం చేస్తాయి. పాలలో ఉండే వే, కేసీన్ అనే ప్రోటీన్లు అథ్లెట్లు, శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం చేసేవారికి ఎంతో మేలు చేస్తాయి. దీని వల్ల కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. చక్కని దేహాకృతి సొంతమవుతుంది. పాలలో విటమిన్ బి12 అధికంగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాలు నిర్మాణం అయ్యేలా చేస్తుంది. దీంతో శరీరంలో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. పాలలో ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉండేలా చేస్తుంది. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు.

ఏ సమయంలో తాగాలి..?

పాలలో ఉండే ఫాస్ఫరస్ శరీరానికి శక్తి లభించేలా చేస్తుంది. ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. పాలలో ఉండే అయోడిన్ థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగు పరుస్తుంది. థైరాయిడ్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇక పాలను ఏ సమయంలో తాగాలి అన్న విషయానికి వస్తే.. పాలలో ట్రిప్టోఫాన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది నిద్రను ప్రేరేపిస్తుంది. కనుక పాలను రాత్రి పూట తాగితే మంచిది. లేదంటే ఉదయం లేదా మధ్యాహ్నం వేళ్లలో తాగితే ఆ సమయంలో నిద్ర వచ్చి మీ పనులకు ఆటంకం కలిగే అవకాశాలు ఉంటాయి. ఆయుర్వేద చెబుతున్న ప్రకారం కూడా పాలను రాత్రి పూట తాగితేనే మంచిది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది.

## క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన వీరేంద్ర సెహ్వాగ్ కుమారుడు
## మొదటి మ్యాచులోనే భారీ షాట్లు




స్పోర్ట్స్ న్యూస్,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): భారత క్రికెట్ చరిత్రలో వీరేంద్ర సెహ్వాగ్ ఆట తీరు యావత్ ప్రపంచాన్ని ఆకర్షించింది. భయం లేని ఆట తీరుతో ఆయన ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించేవాడు. అటువంటి సెహ్వాగ్ కుమారుడు ఆర్యవీర్ సెహ్వాగ్ క్రికెట్ ప్రపంచంలోకి అరంగేట్రం చేశాడు. 17 ఏళ్ల అతను ఢిల్లీ ప్రీమియర్ లీగ్ లో స్థానం దక్కించుకున్నాడు. మొదటి నుంచి తండ్రిని పోలిన షాట్లతో అలరిస్తూ వచ్చిన ఆర్యవీర్.. తన మొదటి మ్యాచ్‌లో వేగం చూపించాడు. బుధవారం సాయంత్రం అరుణ్ జైట్లీ స్టేడియంలో సెంట్రల్ ఢిల్లీ కింగ్స్‌తో జరిగిన మ్యాచులో ఈస్ట్ ఢిల్లీ రైడర్స్ జట్టు తరఫున ఆర్యవీర్ అరంగేట్రం చేశాడు.

కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ కింగ్స్ ఇన్నింగ్స్‌లోని రెండవ ఓవర్‌లో మాజీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పేసర్ నవదీప్ సైనీ పై వరుసగా బౌండరీలు కొట్టి ప్రేక్షకులను అలరించాడు. సేహ్వాగ్ కుమారుడు కావడంతో అతనిపై ఎన్నో అంచనాలు ఉన్నాయి. అయితే మొదటి మ్యాచులో అతను ఆడిన అన్ని షాట్లు సేహ్వాగ్ షాట్లను గుర్తు చేశాయని క్రికెట్ విశ్లేషకులు, అభిమానులు చర్చించుకుంటున్నారు. అతని మొదటి మ్యాచుకు సంబంధించిన హైలెట్స్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## రిటైర్మెంట్‌పై షమీ కీలక వ్యాఖ్యలు..
## అప్పుడే రిటైర్ అవుతానని కామెంట్



స్పోర్ట్స్ న్యూస్,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): భారత సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ తనపై వస్తున్న రిటైర్మెంట్ రూమర్లను కొట్టిపారేశాడు. తాజాగా ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో షమీ మాట్లాడుతూ.. తనకు ఆటపై బోర్ కొట్టినప్పుడే రిటైర్ అవుతానని స్పష్టం చేశాడు. జాతీయ జట్టులో చోటు దక్కినా దక్కకపోయినా కాంపిటేటివ్ క్రికెట్‌లో కొనసాగుతానని తెలిపాడు.'నేను ఆడటం ఎవరికైనా సమస్యగా ఉందా?. నేను రిటైర్ అయితే వారి జీవితాలు బాగు పడతాయా?. చెప్పండి. ఏ రోజైతే నాకు ఆటపై బోర్ కొడుతుందో ఆ రోజు తప్పుకుంటా. నేను సెలెక్ట్ కాకపోయినా కష్టపడుతూనే ఉంటా. అంతర్జాతీయ క్రికెట్‌కు నన్ను ఎంపిక చేయకపోతే దేశవాళీ ఆడతా. ఎక్కడో ఒక్క చోట ఆడుతూనే ఉంటా. మీకు విసుగు వస్తేనే రిటైర్మెంట్ నిర్ణయాలు వస్తాయి. కానీ, ఇప్పుడు నాకు ఆ పరిస్థితి లేదు.'అని షమీ తెలిపాడు.

అలాగే, గత రెండేళ్లుగా రావాల్సిన అవకాశాలు రాకపోవడంపై షమీ స్పందిస్తూ.. తాను ఎవరిని నిందించనని, ఎవరిపై ఫిర్యాదు చేయనని చెప్పాడు. 'మీ ప్రణాళికల్లో నేను ఉంటే నన్ను ఎంపిక చేయలేదు. లేదంటే ఎంపిక చేయొద్దు. నాకు ఎలాంటి అభ్యంతర లేదు. చాన్స్ ఇస్తే మాత్రం దేశం కోసం నా అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి సిద్ధంగా ఉంటా.'అని చెప్పుకొచ్చాడు. అలాగే, 2027లో జరిగే వన్డే వరల్డ్ కప్ ఆడాలనే కోరికన షమీ వ్యక్తం చేశాడు. 'వన్డే ప్రపంచకప్ గెలవాలనే కోరిక మిగిలి ఉంది. ప్రపంచకప్ జట్టులో నేను భాగమై వరల్డ్ కప్‌ను దేశానికి తీసుకురావాలి.'అని తన మనసులోని కోరికను బయటపెట్టాడు. కాగా, షమీ చివరిసారిగా భారత్ తరఫున మార్చిలో జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో ఆడాడు. ఇటీవల ఇంగ్లాండ్‌తో ముగిసిన టెస్టు సిరీస్‌తోపాటు త్వరలో ప్రారంభమయ్యే ఆసియా కప్‌కు అతన్ని ఎంపిక చేయలేదు.

## టీ20 క్రికెట్‌లో సంచలనం
## ఒక్క బంతికి 22 రన్స్.. ఎలా వచ్చాయో తెలుసా?




స్పోర్ట్స్ న్యూస్,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): వెస్టిండీస్ ఆల్‌రౌండర్ రొమారియో షెఫర్డ్ చరిత్ర సృష్టించాడు. కరేబియన్ ప్రీమియర్ లీగ్(సీపీఎల్)లో అతను సృష్టించిన చరిత్ర ఎవరూ ఊహించనది. ఒకే ఒక్క బంతికి షెఫర్డ్ 22 పరుగులు రాబట్టాడు. ఒక్క బంతికి అత్యధిక రన్స్ సాధించిన బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. సీపీఎల్‌లో షెఫర్డ్ గయానా అమెజాన్ వారియర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మంగళవారం సెయింట్ లూసియాతో జరిగిన మ్యాచ్‌లో అతను ఈ ఫీట్ సాధించాడు.

బౌలర్ ఒషానె థామస్ వేసిన 15వ ఓవర్‌లో మూడో బంతిని అతను నో బౌల్ వేశాడు. ఆ బంతికి రన్స్ ఏం రాలేదు. ఆ తర్వాత ఫ్రీ హిట్‌ను వైడ్‌గా వేశాడు. మళ్లీ వేసిన ఫ్రీ హిట్‌ను షెఫర్డ్ సిక్సర్‌గా కొట్టాడు. అది కూడా నో బాల్ కావడంతో మరో ఫ్రీ హిట్ వచ్చింది. ఆ బంతిని కూడా సిక్స్‌గా మలిచాడు. ఆ బాల్ కూడా నో బాల్‌గా తేలింది. మూడో ఫ్రీ హిట్‌ను షెఫర్డ్ మరోసారి బౌండరీ ఆవలకు తరలించాడు. అది లీగల్ డెలివరీ కాగా మొత్తంగా ఒక్క బంతికి 22 రన్స్(1నోబాల్, 1వైడ్, 7నోబాల్, 7నోబాల్, 6) వచ్చాయి. మొత్తంగా ఆ ఓవర్‌లో 33 రన్స్ వచ్చాయి. ఆ మ్యాచ్‌లో షెఫర్డ్ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 34 బంతుల్లో 73 పరుగులతో అజేయంగా నిలిచాడు. దీంతో గయానా అమెజాన్ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 202 పరుగుల భారీ స్కోరు చేసింది. అయితే, షెఫర్డ్ పోరాటం వృథా అయ్యింది. 203 పరుగుల భారీ లక్ష్యాన్ని గయానా కాపాడుకోలేకపోయింది. ఆ లక్ష్యాన్ని సెయింట్ లూసియా కింగ్స్ 18.1 ఓవర్లలో 6 వికెట్లే కోల్పోయి ఛేదించింది.

## క్లార్క్ ముక్కుపై మరో కట్..
## డజన్‌కు పైగా చికిత్సలు!




స్పోర్ట్స్ న్యూస్,28 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖెల్ క్లార్క్ స్కిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఎన్నో సర్జరీలు చేయించుకున్న క్లార్క్.. తాజాగా మరో స్కిన్ క్యాన్సర్ సర్జరీని చేయించుకున్నాడు. ఈ విషయాన్ని అతడే స్వయంగా వెల్లడించాడు. ఆస్ట్రేలియాలో స్కిన్ క్యాన్సర్ సహజమే అని, తాజాగా తాను మరో సర్జరీ చేసుకున్నానని ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టాడు. క్లార్క్ ఇప్పటివరకు డజన్‌కు పైగా చికిత్సలు చేసుకున్నట్లు తెలుస్తోంది.

'ఆస్ట్రేలియాలో స్కిన్ క్యాన్సర్ చాలా సహజం. నా ముక్కుపై మరో కట్ పడింది. మీకు ఓ సలహా ఇస్తున్నా.. మీ చర్మానికి సంబంధించి ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోండి. చికిత్స కంటే నివారణే చాలా ఉత్తమం. నా విషయంలో రెగ్యులర్ చెకప్‌లు, ముందస్తుగా క్యాన్సర్ గుర్తించడం చాలా కీలకంగా నిలిచాయి' అని మైఖెల్ క్లార్క్ ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నాడు. 2006 నుంచి క్లార్క్ డజన్‌కు పైగా క్యాన్సర్‌లకు చికిత్సలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రపంచంలో చర్మ క్యాన్సర్ల రేట్ ఆస్ట్రేలియాలో ఎక్కువ.

మైఖెల్ క్లార్క్ 2004 నుంచి 2015 మధ్య ఆస్ట్రేలియా తరఫున 115 టెస్టులు, 245 వన్డేలు, 34 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 8643, వన్డేల్లో 7981, టీ20ల్లో 488 రన్స్ చేశాడు. మూడు ఫార్మాట్‌లలో కలిపి 36 శతకాలు బాదాడు. 74 టెస్టులు, 139 వన్డేల్లో ఆసీస్ జట్టుకు నాయకత్వం వహించాడు. క్లార్క్ సారథ్యంలోనే 2014 యాషెస్ సిరీస్, 2015 ప్రపంచకప్‌ను ఆస్ట్రేలియా గెలుచుకుంది. ఎన్నో ఆసీస్ విజయాల్లో క్లార్క్ కీలకంగా వ్యవహరించాడు.

## బిగ్ బాస్ అభిమానులకు బిగ్ అలర్ట్.. సెప్టెంబర్ 7 నుంచి 9వ సీజన్ ప్రారంభం




భారత దేశ వ్యాప్తంగా బిగ్ బాస్ రియాలిటీ షో అన్ని సీజన్లు భారీ రెస్పాన్స్ సంపాదించుకున్నాయి. ముఖ్యంగా తెలుగులో హీరో నాగార్జున వ్యాఖ్యాతగా వ్యవహరించిన అన్ని సీజన్లు భారీ హిట్ సాధించాయి. కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్న బిగ్ బాస్ ఇప్పటి వరకు 8 సీజన్లను పూర్తి చేసుకొని 9వ సీజన్‌లోకి అడుగుపెడుతుంది. ఈ మేరకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తవ్వగా.. తాజాగా సీజన్ 9 ప్రారంభానికి సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. అందులో టాలీవుడ్ స్టార్ కమెడియన్ అయిన వెన్నెల కిషోర్ బిగ్ బాస్ హౌస్ లో కంటెస్టెంట్‌గా వెళ్తున్నట్లు కన్ఫామ్ చేశారు.

అలాగే ఈ బిగ్ బాస్ 9 సీజన్ " ఈ సారి డబుల్ హౌస్.. డబుల్ డోస్" మోటో తో ప్రేక్షకుల ముందుకు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి రాబోతున్నట్లు ప్రకటించారు. ఇదిలా ఉంటే గత సీజన్ లో కొంత మందిని మాత్రమే సామాన్యులను కంటెస్టెంట్లుగా తీసుకొగా ఈ సారి మరింత మందిని బిగ్ హౌస్ లోకి తీసుకురానున్నారు. ఇందులో భాగంగా గతంలో బిగ్ బాస్ హౌస్ లోకి వెళ్లి వచ్చిన వారితో అగ్ని పరీక్ష పేరుతో.. సామాన్యులను ఎంపిక చేసే పనులు మొదలయ్యాయి. ఏది ఏమైనప్పటికి తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న బిగ్ బాస్.. కొత్త సీజన్ తేదీని విడుదల చేయడంతో అభిమానులు ఫుల్ హ్యాపీ అవుతున్నారు.

## ఆ పాత్రలో నటించి చాలా బాధ పడ్డా.. అందుకే తెలుగు సినిమాలకు గ్యాప్ ఇచ్చా..

### -కమలిని ముఖర్జీ



'గోవిందుడు అందరివాడేలే' సినిమా చేసి తప్పు చేశాను అంటుంది ఒకప్పటి బ్యూటీ కమలినీ ముఖర్జీ. 2004లో 'ఫిర్ మిలేంగే' అనే హిందీ సినిమాతో హీరోయిన్‌గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది కమలినీ ముఖర్జీ. తర్వాత 'ఆనంద్' అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే మంచి క్లాసికల్ హిట్ అందుకున్న ఈమె 'గోదావరి', 'హ్యాపీ డేస్', 'గమ్యం', 'జల్సా' వంటి మరెన్నో మూవీస్‌తో మంచి హిట్స్ అందుకున్న ఫాలోయింగ్ కూడా సొంతం చేసుకుంది. ఇక తెలుగులో 'గోవిందుడు అందరివాడేలే' సినిమాలో నటించిన ఈ హీరోయిన్.. ఇప్పటి వరకు మరో చిత్రంలో కనిపించలేదు. అలాగే సోషల్ మీడియాకు కూడా పూర్తిగా దూరంగా ఉంటుంది.

ఇదిలా ఉంటే.. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ హీరోయిన్ రామ్ చరణ్ 'గోవిందుడు అందరివాడేలే' సినిమాపై షాకింగ్ కామెంట్స్ చేసింది. 'గోవిందుడు అందరివాడేలేలో నా పాత్ర నాకు అసలు నచ్చలేదు. కాబట్టి చివరి వరకు ఆ సినిమా నాకు అసమర్థంగా అనిపించింది. ఆ తర్వాత నాకు బాధగా అనిపించి కొంతకాలం తెలుగు సినిమాల నుండి తప్పుకున్నాను' అని తెలిపింది. అలాగే కింగ్ నాగార్జున గురించి మాట్లాడుతూ.. 'అక్కినేని నాగార్జున నిజంగా చాలా హాట్‌గా ఉంటారు. నేను ఆయన్ని ఎప్పుడు సూపర్ హాట్‌గా చూసేదాన్ని అని చెప్పడానికి చెప్పడానికి ఎలాంటి డౌట్ లేదు. అయితే.. మేము ఇద్దం కలిసి నటించిన చిత్రంలో ఆయన సాయి బాబా కాబట్టి.. అంతా హాట్‌గా చూడలేకపోయా.. కానీ షూటింగ్ మాత్రం ఎంజాయ్ చేశాము' అని తెలిపింది. చివరిగా 'మన్యం పులి'లో నటించిన ఈ అమ్మడు ప్రస్తుతం వెండితెరకు దూరంగా ఉంటుంది.

## రాజాసాబ్ రిలీజ్ డేట్ ఫిక్స్.. రెండు ట్రైలర్స్‌తో వచ్చేస్తున్న ప్రభాస్



డార్లింగ్ ప్రభాస్ నటిస్తున్న 'ది రాజాసాబ్' మూవీ రిలీజ్‌పై ఎట్టకేలకు క్లారిటీ వచ్చింది. ఫ్యాన్స్ అందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈ భారీ బడ్జెట్ ప్రాజెక్ట్ ఎన్నోసార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. ఇక ఫైనల్‌గా డిసెంబర్ 5న రిలీజ్ చేసేందుకు సిద్ధం అవ్వగా.. ఈ డేట్ కూడా మారినట్లు నెట్టింట వార్తలు వైరల్ అయ్యాయి. ఫైనల్‌గా 'ది రాజాసాబ్' రిలీజ్‌పై ఇప్పటికి క్లారిటీ వచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిర్మాత విశ్వ ప్రసాద్ రాజాసాబ్ చిత్రాన్ని వచ్చే ఏడాది పండుగ స్పెషల్‌గా జనవరి 9న రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు.

అంతే కాకుండా.. ఈ సినిమా నుంచి ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాకు రెండు ట్రైలర్స్ కట్ చేశారట మేకర్స్. అక్టోబర్‌లో ట్రైలర్ 1ను రిలీజ్ చేయనుండగా.. డిసెంబర్‌లో రిలీజ్ ట్రైలర్ ప్లాన్ చేశారట. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన న్యూస్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ మూవీకి మారుతి దర్శకత్వం వహిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇందులో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

## బాలకృష్ణ ఫ్యాన్స్‌కు బిగ్ బ్యాడ్ న్యూస్..

### అఖండ 2 పోస్ట్‌పోన్‌పై అఫీషియల్ అనౌన్స్‌మెంట్



నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ' బ్లాక్ బస్టర్ హిట్ అందుకోగా.. ఇప్పుడు దానికి సీక్వెల్‌గా 'అఖండ-2' రాబోతుంది. ఫ్యాన్స్‌తో పాటు సినీ ప్రియుల్లో కూడా భారీ అంచనాలు ఉన్న ఈ మూవీ సెప్టెంబర్ 25న రిలీజ్ కాబోతున్నట్లు ఇప్పటికే చిత్ర బృందం ప్రకటించింది. అయితే.. ఈ సినిమా వాయిదా పడే అవకాశం ఉన్నట్లు గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా దీనిపై క్లారిటీ ఇస్తూ బాంబ్ పేల్చింది మూవీ యూనిట్.

అఖండ-2 వాయిదా పడినట్లు తెలుపుతూ.. 'గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీనుల బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో అఖండ 2 రాబోతుంది. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనింగ్ చిత్రాన్ని ప్రకటించినప్పటి నుండి.. ఇండియా సినిమాల్లో మోస్ట్ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచింది. అలాగే.. ఇందులో నుంచి వచ్చిన టీజర్ అన్ని భాషల్లో సంచలనం సృష్టించి సినిమాపై సరికొత్త అంచనాలను క్రియేట్ చేసింది. మరి ఈ స్థాయి సినిమాకి.. రీ-రికార్డింగ్, %ఎఖీశ% అండ్ మొత్తం పోస్ట్-ప్రొడక్షన్ ప్రక్రియకు చాలా శ్రద్ధ అవసరం. అందువల్ల భారీ అంచనాలు ఉన్న ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావాలంటే మాకు అదనపు సమయం అవసరం. మొదటి భాగం బ్లాక్ బస్టర్ విజయం తర్వాత.. అఖండ 2 ప్రాజెక్ట్ గురించి టీమ్ ఎంతో ఉత్సాహంగా ఉంది. భారీ స్థాయిలో ఎక్కడ రాజీపడకుండా నాణ్యత, ఉత్కంఠభరితమైన విజువల్స్ తో అందించేందుకు టీమ్ విశ్రాంతి లేకుండా 24 గంటలూ కృషి చేస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని మొదటగా ప్రకటించిన సెప్టెంబర్ 25 కి కాకుండా.. ముందుకు తీసుకెళ్తున్నాము. త్వరలో కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాము. మరింత ఎక్సైటింగ్‌గా ఈ సినిమాను చూసేందుకు ప్రేక్షకులకు వేచి ఉంటారని ఆశిస్తున్నాము.. అఖండ 2 కేవలం సినిమా కాదు.. అది ఒక సినిమా పండుగ' అని తెలిపారు.

## గత రెండు ఏళ్లుగా దానికి నేను బానిసయ్యాను..

### -హీరోయిన్ ప్రియాంక



పవన్ కల్యాణ్, ప్రియాంకా అరుళ్ మోహన్ జంటగా నటిస్తున్న మూవీ 'ఓజీ'. పవర్ స్టార్ పవర్ కల్యాణ్ ఫ్యాన్స్ ఎంతో ఈగర్‌గా వెయిట్ చేస్తున్న ఈ సినిమా నుంచి వరుస అప్డేట్స్ ఇస్తూ ఫుల్ ఖుష్ చేస్తున్నారు మేకర్స్. ఇప్పటికే మ్యూజిక్ ప్రమోషన్స్ కూడా స్టార్ట్ చేసిన చిత్ర బృందం.. ఫస్ట్ సింగిల్‌తో మంచి రెస్పాన్స్ అందుకున్నారు. ఇందులో భాగంగా తాజాగా వచ్చిన సెకండ్ సింగిల్ కూడా నెట్టింట మంచి రెస్పాన్స్ సొంతం చేసుకుంటుంది. 'సువ్వి సువ్వి' అంటూ సాగే ఈ లవ్ మెలోడీ సాంగ్ రిలీజై సోషల్ మీడియాలో లక్షల్లో వ్యూస్ సొంతం చేసుకుంది. దీంతో తాజాగా ప్రియాంక అరుళ్ మోహన్ తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ వేదికగా.. ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. 'గత రెండు సంవత్సరాలుగా నేను ఈ పాటకు బానిసయ్యాను.. ఇప్పుడు ఫైనల్‌గా విడులై మీ ముందుకు వచ్చింది. మీరందరూ నాలాగే దీన్ని ఇష్టపడతారని ఆశిస్తున్నాను' అంటూ తెలిపింది. కాగా.. సుజిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ సెప్టెంబర్ 25వ తేదీన రిలీజ్ కానుంది.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com